పదో తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాకు 5వ స్థానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 91.82%తో రాష్ట్రంలో ఐదవ స్థానం సాధించినట్లు డీఈవో ప్రేమ్ కుమార్ తెలిపారు. వీరిలో బాలురు 11,868 నుండి పరీక్ష రాయిగా 10671 మంది ఉత్తీర్ణత సాధించి 1197 మంది పరీక్ష తప్పారని మొత్తముగా ఉత్తీర్ణత శాతం 89.91 వచ్చిందన్నారు. ఇంకా బాలికల విషయంలో 11,822 మంది పరీక్షకు హాజరుకాగా11,081 ఉత్తీర్ణత సాధించారని 741 మంది పరీక్ష తప్పి 93.73% ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. మొత్తంగా చూసుకుంటే 23,690 మంది విద్యార్థులకు 21,752 ఉత్తీర్ణత సాధించి 1938 మంది పరీక్ష తప్పి 91.82%తో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఐదవ స్థానంలో నిలిచిందన్నారు. ఏపీ మోడల్ స్కూల్స్ ,ఏపీ ఆర్ ఈ ఐ పాఠశాల, ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ పాఠశాల కేజీబీవీఎస్, ఎంపీపీ జడ్పీ పి మున్సిపల్ తదితర పాఠశాలలన్నీ కూడా ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలుపుతున్నామన్నారు

ఎంపి స్థానానికి ముగ్గురు , అసెంబ్లీకి 18 మంది నామినేషన్లు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం పార్లమెంటు స్థానానికి ముగ్గురు, అసెంబ్లీ స్థానాల్లో మొత్తం 18 మంది నామినేషన్లను దాఖలు చేశారు. ఎంపి స్థానాలకు సంబంధించి వైకాపా అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్ నామినేషన్ వేశారు. ఆయన నియోజకవర్గ ఆర్ఓ, కలెక్టర్ నాగలక్ష్మికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. అదే పార్టీ తరపున బెల్లాన వంశీకృష్ణ కూడా రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా సియ్యాదుల ఎల్లారావు ఒక సెట్‌తో నామినేషన్ వేశారు. అసెంబ్లీ స్థానాలకు సంబంధించి విజయనగరం నియోజకవర్గంలో అఖిల్ భారతీయ జనసంఘ్ పార్టీ తరపున పోలిపల్లి కిరణ్‌కుమార్ ఒక సెట్, సమాజ్‌వాదీ పార్టీ తరపున పెనుమత్స కరుణాకర్ రెండు సెట్లను, స్వతంత్ర అభ్యర్థిగా పడాల ఆదినారాయణ ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. గజపతిగరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జి.కూర్మినాయుడు రెండు సెట్లను, నవ భారత నిర్మాణ సేవా పార్టీ కె.గౌరినాయుడు నామినేషన్ వేశారు. ఎస్.కోట నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులుగా వారాది చిరంజీవి, కొట్యాడ లోకాభిరామకోటి, కొట్యాడ రమాదేవి, భాస్కరభట్ల పుష్పలత, వైఎస్ఆర్‌కాంగ్రెస్ తరపున బి.అప్పలనాయుడు ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందజేశారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో బిఎస్‌పి అభ్యర్థిగా యెరుకొండ తేజారాణి ఒక సెట్‌ను, రీఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున అదపాక సూరిబాబు రెండు సెట్లను, సమాజ్‌వాదీ తరపున కర్రి చిన్నారి ఒక సెట్‌ను, అదే పార్టీ తరపున కర్రి కృష్ణ రెండు సెట్లను, జనసేన పార్టీ తరపున లోకం నాగమాధవి ఒక సెట్ నామినేషన్ వేశారు. రాజాం నియోజకవర్గంలో బిఎస్‌పి బొచ్చ బుద్దుడు రెండు సెట్లను, బొబ్బిలి నియోజకవర్గంలో టిడిపి తరపున వికెఎస్ కృష్ణ రంగారావు రెండు సెట్లను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మరిపి విద్యాసాగర్ ఒక్క సెట్ నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఆర్‌ఓలకు అందజేశారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. సోమవారం నాడు పార్లమెంటు స్థానానికి మొత్తం 5, అసెంబ్లీ స్థానాలకు 24 నామినేషన్లు దాఖలయ్యాయి...

ఎంపీ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్ నామినేషన్

విశాలాంధ్ర - రాజాం: విజయనగరం జిల్లా ఎంపీ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్ నామినేషన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 11:00 సమయంలో వేసినారు ముందుగా చీపురుపల్లిలో వెలిసి ఉన్న కనక మహాలక్ష్మి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భారీ ర్యాలీతో వెళ్లి కలెక్టర్ నాగలక్ష్మి కు నామినేషన్ పత్రాలు అందజేశారు.

మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం : పోలింగ్ ప్రక్రియపై వివిధ వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన నమూనా పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి సోమవారం ప్రారంభించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రంలో, పోలింగ్ అధికారుల స్థానాలు, ఓటింగ్ కంపార్ట్‌మెంట్, ఏజెంట్ల స్థానాలు, నమూనా ఇవిఎంలను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, స్వీప్ నోడల్ అధికారి, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఎన్నికల సూపర్నెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో గురుకుల విద్యార్థినిల హవా : డిసీఓ పద్మజ అభినందనలు

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రం వేపాడ పంచాయతీ శివారు గ్రామమైన బక్కు నాయుడుపేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థినిలు 10 ఫలితాల్లో విజయకేతాన్ని ఎగరవేశారు. పాఠశాలలోని 74 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 72 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు. 97.29 శాతం ఉత్తీర్ణతతో గురుకులం పాఠశాల విద్యార్థినులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన స్పందన అనే విద్యార్థిని 547 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా, హాసిని అనే విద్యార్థిని 544 మార్కులతో ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. అదేవిధంగా పాఠశాలలో 58 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో నిలవగా,11 మంది విద్యార్థినిలు ద్వితీయ శ్రేణిలో నిలిచారు.అదేవిధంగా తృతీయ శ్రేణిలో ముగ్గురు విద్యార్థినిలు నిలిచి పాఠశాలకు మంచి రిజల్ట్ అందించారు. గురుకుల పాఠశాల విద్యార్థినిలు సాధించిన ఫలితాల పట్ల జిల్లా సమన్వయ అధికారిణి పద్మజ అభినందనలు తెలియజేస్తూ పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ విద్యార్థుల కృషితో పాఠశాలకు ఉత్తమ ఫలితాలు దక్కాయని ఉపాధ్యాయ సిబ్బందితోపాటు విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

24న ప్రజాగళం సభను విజయవంతం చేయండి

- చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ రాక

- అదితి విజయలక్ష్మి గజపతిరాజు వెల్లడి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 24 న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలెక్టరేట్ జంక్షన్ వద్ద సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించు ప్రజాగళం సభకు విచ్చేయుచున్నారని విజయనగరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. సోమవారం అశోక్ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 24 న జరుగు ప్రజా గళం సభను పార్టీ శ్రేణులు అంతా కలిసి విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా విజయనగరం నియోజకవర్గం అర్బన్, రూరల్ గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ, నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

సీఎం గా రెండోసారి అవకాశం ఇవ్వండి

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకి మేలు చేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం పురపాలక సంఘం పరిధిలో గల 22వ వార్డు,పోలవానివాలస,ఐటిఐ కాలనీ, జగనన్న కాలనీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే శంబంగి నిర్వహించారు.ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ ఇంట్లో ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి తనను విజయనగరం జిల్లా పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో పేదరికాన్నే కొలమానంగా తీసుకుని అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలు పేదరిక నిర్మూలన,పెత్తందారీ వ్యవస్థల మధ్యన జరుగుతున్నాయని,ఎవరి పాలన మేలు చేస్తుందో ప్రజలు గుర్తించాలని అందుకు అనుగుణంగా ఓట్లు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యూత్ అధ్యక్షులు శంబంగి శ్రీకాంత్, వార్డ్ కౌన్సిల్ సభ్యులు వార్డ్ కౌన్సిల్ సభ్యులు తెంటు పార్వతి, బుడా మాజీ చైర్ పర్సన్ ఇంటి పార్వతి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దిబ్బ గోపి, తదితరులు పాల్గొన్నారు.

నవ భారత్ నిర్మాణ్ సేవా పార్టీ అభ్యర్థిగా కొత్తలి నామినేషన్

విశాలాంధ్ర- గజపతి నగరం: మానవ హక్కుల సంఘం జిల్లా చీఫ్ కొత్తలి గౌరీ నాయుడు నవభారత్ నిర్మాణ్ సేవ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ ను సోమవారం గజపతినగరం తాసిల్దార్ కార్యాలయంలో దాఖలు చేశారు గౌరీ నాయుడు తమ నామినేషన్ పత్రాలను ఆర్వో ఎంవి సూర్య కళ కు అందజేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నవభారత్ నిర్మాణ సేవ పార్టీ ఎన్నికల గుర్తు టీవీ కి ఓటు వేసి గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు చింతాడ సూర్యం రవి చిన్నారావు రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బొబ్బిలి శీను

పార్టీ అధిష్టానం ప్రకటన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బొబ్బిలి శ్రీనును ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ విడుదల చేసిన జాబితాలో ఆయనకు విజయనగరం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా బొబ్బిలి శ్రీను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదాపై మొదటి సంతకం పెట్టడం జరుగుతుందన్నారు. తనకు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు

సేవా కార్యక్రమాలే గుర్తింపు తెస్తాయి...

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: సేవా కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థలకు గుర్తింపును తెస్తాయని వాకర్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ కర్రోతు సత్యం పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గుండాల వారి వీధిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వనితా వాకర్స్ క్లబ్ ఫోర్టు శాఖకు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై వచ్చిన అవార్డు, జ్ఞాపిక ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముళ్ళపూడి సుభద్ర దేవి వనిత వాకర్స్ క్లబ్ ద్వారా ఎన్నో విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. నెల్లిమర్ల మండల విద్యాశాఖ అధికారి, వాకర్స్ క్లబ్ ప్రతినిధి ఈపు విజయ్ కుమార్ మాట్లాడుతూ వనితా వాకర్స్ క్లబ్ ఫోర్టు శాఖ ప్రతినిధులు సామాజికపరంగా అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని పేర్కొన్నారు. ముళ్లపూడి సుభద్ర దేవి మాట్లాడుతూ తమ క్లబ్బు సేవలను గుర్తించడం ఎంతో ఆనందంగా ఉందని, మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్షురాలు సిహెచ్ సాయి సంతోషిణి, కార్యదర్శి సి హెచ్ పార్వతి, కోశాధికారి సత్యలత పాల్గొన్నారు.

విజయవంతమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలోని జక్కువ గ్రామంలో ఆదివారం ఆప్తమాలజిస్ట్ డాక్టర్ లక్ష్మణ్ చేతుల మీదుగా ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకట రామ హాస్పిటల్ , వైష్ణవ్ కంటి సంరక్షణ కేంద్రం వారి సహకారంతో జరిగిన ఈ శిబిరంలో 58 మంది కంటి రోగులు హాజరవ్వగా,12 మంది కేటరాక్ట్ సర్జరీ కి ఎంపికయ్యారు. ఆపరేషన్ కి ఎంపికైన వారందరికీ బస్ ద్వారా విజయనగరం లోని కంటి ఆసుపత్రి కి తరలించి సర్జరీ చేయనున్నట్లు అధ్యక్ష,కార్యదర్శులు సాయి కుమార్,సాయి రేవంత్ తెలిపారు.ఆప్తమాలజిస్ట్ డా.లక్ష్మణ ,క్యాంప్ కోఆర్డినేటర్ బాబ్జి గ్రామంలో నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

సీతంలో ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయనగరం ఎమ్.వి.జి.ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రవిశంకర్ చీలా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన "ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్, పర్యావరణ సమస్యపై అవగాహన కల్పించడం కాలుష్యం మనగ్రహంపై దాని హానికరమైన ప్రభావాలు గూర్చి విద్యార్థులకు వివరించారు. అలాగే ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవాల్సిన తక్షణ ఆవశ్యకతపై విద్యార్థులతో అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ మరింత స్థిరమైన సామరస్య పూర్వక భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ ను నివారించేందుకు ఎదురయ్యే సవాళ్లను పరిష్కార మార్గాలను విద్యార్థులకు వివరించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.రవి కిషోర్ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో మరియు పర్యావరణ సారథ్య సంస్కృతిని పెంపొందించడంలో సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను విద్యార్థులకు నొక్కివక్కాణించారు. ఇతర అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు,

పది ఫలితాలలో అభ్యుదయ విద్యాసంస్థల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-బొబ్బిలి: 2023-24 సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలు లో స్థానిక అభ్యుదయ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబరిచారు. 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించిన విద్యార్థిని బొంతలకోటి జ్యోత్స్న సాధించారు. మరో విద్యార్థినిబెవర జ్యోత్స్న 600 మార్కులక గాను593 మార్కులు సాధించింది.దాసరి దుర్గ , తీరంలో రశ్మిత లు మార్కులకు గాను 590 మార్కులు సాధించారు. విద్యార్థులను అభ్యుదయ విద్యాసంస్థల కరెస్పాండెంట్ మర్రపు కూర్మనాయుడు (నాని) ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా శారదలు విద్యార్థులను అభినందించారు.మరి ఐదుగురు విద్యార్థులకు 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించారు. 580 మార్కులు 26 మంది విద్యార్థులు సాధిం చగా , 570 మార్కులు మరో 52 మంది విద్యార్థులు సాధించారు. అతితక్కువ ఫీజులతో మధ్యతరగతి వారికి అందుబాటులో వుంటూ అత్యుత్తమ ఫలితాలు సాదిస్తున్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు విశేష కృషిచేసిన ఉపాధ్యాయ, ఉపాధ్యేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

పడవ తరగతి ఫలితాలలో 89 శాతం ఉత్తీర్ణత

మోడల్ పాఠశాలకు విద్యార్థిని ఎల్.భావన 588 మార్కులు సాధన

విశాలాంధ్ర-భోగాపురం: సోమవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో భోగాపురం మోడల్ పాఠశాలకు చెందిన ఎల్. భావన 588 మార్కులు, భోగాపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సంకాబత్తుల లోకేష్ 578 మార్కులు సాధించి మండలంలో మొదటి, రెండు స్థానాలలో నిలిచారు .మండల వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులు 89 శాతం ఉత్తీర్ణత సాదించారు. తెలుగు,ఆంగ్ల మాధ్యమాలు కలిపి 765 మందికి విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి వ్రాసారు. వీరిలో 681మంది ఉత్తీర్ణత సాదించారు. 84 మంది మాత్రమే పరీక్ష తప్పారు. ఆంగ్ల మాధ్యమంలో 94.4 శాతం ఉత్తీర్ణత సాధించగా, తెలుగు మాధ్యమం లో 83.7 ఉత్తీర్ణత సాదించారు. 588 మార్కులు సాధించిన ఎల్. భావన ను మండల విద్యా శాఖాధికారులు రమణమూర్తి, చంద్రమౌళి లు సన్మానించారు. అలాగే మండలంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

పదిలో టాపర్లుగా...

తెర్లాం: పదో తరగతి పరీక్షల ఫలితాల లో తెర్లాం మండలం గౌతమి హైస్కూల్ విద్యార్థి ఆర్ వర్షిత 579/600, ఏ పి మోడల్ పాఠశాల విద్యార్థి పల్ల యామిని 576/600 మార్కులు ఉత్తీర్ణత సాధించి మండల టాపర్ల గా నిలిచారు. నందబలగా జెడ్పీ హైస్కూల్ విద్యార్థి బేత జగదీష్ 575/600, ఉద్దవోలు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి మక్కా సాధన 556/600 అత్యధిక మార్కులు సాధించారని ఎం ఈ ఓ జే.త్రినాథరావు సోమవారం విలేకర్ల తో తెలిపారు.

పదిలో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



విశాలాంధ్ర-రామభద్రపురం: రామభద్రపురం మండలంలో 465 మంది పదో తరగతి పరీక్షలు రాయిగా అందులో 418 మంది సోమవారం వెలువడిన 10వ తరగతి పరీక్షలలో పాసయ్యారని మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాదరావు అన్నారు. కొట్టక్కి, జిల్లా పరిషత్తు హై స్కూల్ కి చెందిన సిహెచ్ శ్యాం శ్రీ 580, సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది, అలాగే పాత రేగా, భూ సాయ వలస , ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. గ్లోబల్ వ్యూ పాఠశాలకు చెందిన విద్యార్థులు కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సిపిఐ నుంచి మద్ది కృష్ణ బహిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం : భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కోట నియోజకవర్గ సిపిఐ బాధ్యులుగా వ్యవహరిస్తున్న మద్ది కృష్ణ, పార్టీ నాయకులైన మద్ది మాణిక్యం ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సహాయ కార్యదర్శులు బుగత అశోక్, అలమండ ఆనందరావు తెలిపారు. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా లో మద్ది కృష్ణ వ్యవహార శైలిపై వచ్చిన వార్తలపై వివరణ కోరామనీ, దీనిపైన వారి నుంచి ఎటువంటి స్పందన రాలేదనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

విజయపథం వైపు జన విజయ యాత్ర

విశాలాంధ్ర-పూసపాటి రేగ : జన విజయ యాత్రలో భాగంగా సోమవారం పూసపాటిరేగ మండలంలోని కొప్పెర్ల, నడిపిల్లి గ్రామ పంచాయతీలో లోకం నాగ మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకి తిరు గుతూ ప్రజలతో మమేకమవుతూ రాబోయే ఎన్‌డిఏ ప్రభుత్వంలో వచ్చే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం వల్ల ప్రతివారు ఇబ్బందులు ఎదుర్కొన్నారని దోచుకోవడం దాచుకోవడం అనే నినాదాన్ని ఈ ప్రభుత్వం గత 5 ఏళ్లగా చేస్తూ వచ్చిందని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తో పాటు జనసేన కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

రామనారాయణంలో ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర-జామి: ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న శ్రీరామనా రాయణం ఆలయ సముదాయంలో సోమవారం హస్తా నక్షత్రంను పురస్కరిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ శ్రీవిజయగణపతి స్వామికి పంచామృతాలతో స్నపణ అభిషేకంను, అలాగే నాగదేవతకు పాలాభిషేకాన్ని నిర్వహించారు.

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన నామినేషన్

విశాలాంధ్ర-బొబ్బిలి: టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) ఎన్నికల రిటర్నింగ్ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారిణి ఏ సాయి శ్రీ వద్ద ఎన్నికల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ముందుగా బొబ్బిలి రాజుల ఇలవేల్పు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి అనంతరం పట్టణ పరిధి గ్రోత్ సెంటర్ వద్ద ఏపీఐఐసీ కార్యాలయం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం లో ఎన్నికల నామినేషన్ దాఖలు చేశారు. బేబీ నాయన వెంట టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు, టిడిపి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు, బేబీ నాయన సోదరులు రామ్ నాయన, న్యాయవాది , బొబ్బిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంటి గోపాలకృష్ణశర్మ, న్యాయవాది మండవ ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఎన్నికల నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన చే ఎన్నికల నియమాల పైన ప్రమాణం చేయించారు. అనంతరం ఎన్నికల నిబంధనలు సంబంధించి పుస్తకాలను అందజేశారు. అనంతరం బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఆశీస్సులు మెండుగా ఉన్నాయని విజయం తథ్యమని అన్నారు. మాజీ మంత్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజేయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అభివృద్ధి కుంటుపడిందని 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపడతారని చంద్రబాబు నాయుడు పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం సాయంత్రం పట్టణంలో రాజా ప్యాలస్ నుండి వేలాది మందితో టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) మద్దతుగా పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.

జగన్ రెడ్డి బచ్చా కాదు..బందిపోటు

- రాష్ట్ర భవిష్యత్తు కోసమే నా పోరాటం
- ప్రజలకు పది రూపాయలు ఇచ్చి వంద దోపిడీ చేస్తున్న జగన్..
- టీడీపీ అధికారంలోకి వస్తే మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలం
- ఎస్.కోట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సీఎం జగన్మోహన్ రెడ్డి బచ్చా కాదు..రాష్ట్రాన్ని దోచేస్తున్న బందిపోటు. అలాగే జగన్ మీ బిడ్డ కాదు..క్యాన్సర్ గడ్డ అని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఎస్.కోట పట్టణంలోని దేవీ జంక్షన్ వద్ద 43వ ప్రజాగళం సభను సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ శృంగవరపుకోట యుద్దానికి సై అంటోంది. ఒక్క చాన్స్ అని వచ్చిన జగన్ రాష్ట్రంలో అన్నీ దోచేసి ప్రజలను లూటీ చేస్తున్నారన్నదే నా బాధ. టీడీపీ సభలకు ఊర్లకు ఊర్లు కదులుతున్నాయ్.. ఘోషిస్తున్నాయని..మీ అందరి ఆకాంక్ష వైసీపీ ఒడిపోవాలన్నదేనని స్పష్టంచేశారు. మే 13న రాష్ట్రంలో రాజకీయ తుపాను వచ్చి.. వైసీపీ బంగాళాఖాతంలో కలిసి పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ రాష్ట్రంలో చట్టం లేదు, న్యాయం లేదు..జగన్ ఒక సైకో. ఏం తమ్ముళ్లు ఎస్.కోటలో గంజాయి అమ్ముతున్నార? లేదా? అని ప్రజలను అడిగారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, చీప్ లిక్కర్ గా జగన్ తయారు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో విశాఖను మరింత ప్రాధాన్యతగా అభివృద్ధి చేస్తా. ఈ ముఖ్యమంత్రి విశాఖపట్నంను గంజాయి క్యాపిటల్ గా, క్రైమ్ సిటీ క్యాపిటల్ గా మార్చేశారంటు చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు విశాఖ అంటున్నారని బాధగా ఉందన్నారు. బూ బకాసురుడు వచ్చాడు.. విశాఖను దోచుకు పోతున్నారని, ఉత్తరాంధ్ర ను రాక్షస మూక వచ్చి విధ్వంసం చేస్తోందని.. ఇదే జగన్ ప్రభుత్వ తీరని విమర్శించారు. విశాఖ మరో పులివెందుల చేస్తున్నారు. గొడ్డలి పాలన మనకు కావాలా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో యువకులకు జాబు రావాలంటే బాబు రావాల్సిందే అని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇక టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి కోసం మూడు సెంట్ల చొప్పున పేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయిస్తానని ప్రకటించారు. జగన్ ఇచ్చినవి ఊర్లు కాదు..గూళ్ళు అని విమర్శించారు. రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చారని, దాంతో మీ భూములన్నీ పోతాయంటూ హెచ్చరించారు. ఇక ఈ సీఎం జగన్ రెడ్డి సింపతీ కోసం ఇప్పుడు గులకరాయి డ్రామా. గత ఎన్నికల ముందు కోడికత్తి డ్రామా. ఏం తమ్ముళ్లు రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగిన వాటిని నాపై వేసి కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇక నా హయాంలో 60 రూపాయలు ఉన్న మద్యం ఇప్పుడు రూ.200 ఉందని..పైగా నాసిరకం అన్నారు.

మొదటి సంతకం డీఎస్సీపైనే: టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నా మొదటి సంతకం డీఎస్సీపైనే. రెండోది ఉద్యోగ నోటిఫికేషన్. అలాగే తెలుగుదేశం పార్టీ అంటేనే సంపద సృష్టించే పార్టీ. సంపదను సృష్టించి పేదలకు పంచుతామని ప్రకటించారు. జగన్ ఇచ్చేది 10 అయితే.. దోచేసేది 100 రూపాయలని విమర్శించారు. అలాగే ఎస్.కోట ఎమ్మెల్యే అవినీతి పితామహుడు. దోచేసిన అవినీతి సొమ్ముతో రూ.50కోట్లు పెట్టి ఇల్లు కట్టుకున్నాడని విమర్శించారు. ఎస్.కోట వైస్ ఎంపీపీ సుధారాజు, పలువురు నేతలు టీడీపీ పార్టీలో కలవడంతో ఈ సైకో పాలన తెలుస్తుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

మంచికే చిరునామా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల, వారి తాత స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు అని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఎస్.కోట నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు అరకు పర్యాటక ప్రదేశాలను మరింత తీర్చిదిద్దుతామని చెప్పారు. రాబోయేది టీడీపీ ప్రభంజనం అన్నారు. గొంప క్రిష్ణ అమెరికా నుంచి సేవ చేసేందుకు వచ్చారని, కోళ్ల లలితకుమారి..గొంప కలిసి ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

- రాష్ట్రాభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు : ఎంపీ అభ్యర్థి శ్రీభరత్..

రాష్ట్రాభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నాం. బీజేపీ సపోర్టుతో పోలవరం, రోడ్డు ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెట్టిస్తామని విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. పవన్ కల్యాణ్.. చంద్రబాబు నాయుడు జైల్లో ఉండగా వెళ్లి టీడీపీకి, చంద్రబాబుకి మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. సీట్లు తేలకుండానే ఇలా మద్దతు ఇచ్చారంటే ఆయన గొప్పతనం తెలుస్తుందన్నారు. యువనేత గొంప క్రిష్ణ అమెరికాలో చక్కటి జాబ్ వదిలి ఎస్.కోటలో మంచి సేవా కార్యక్రమాలతో అనతికాలంలోనే పేరు సంపాదించుకున్న వ్యక్తి అని కొనియాడారు. నా మీద పోటీ చేసే ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కులం పేరుతో ముందుకు వస్తున్నారని..వారికి ఓటుతో బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

- ఎమ్మెల్యే కడుబండి వలస పక్షి : ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల..

ఎమ్మెల్యే కడుబండి అవినీతి పరుడు..వలసపక్షి అని..విశాఖలో ఎస్.కోట నియోజకవర్గం కలపొద్దని లేఖ ఇచ్చిన వ్యక్తి అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి ఆరోపించారు. చంద్రబాబు వస్తేనే రాష్ట్రాభివృద్ధి అన్నారు. ఇక టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్.కోటకు గిరిజన యూనివర్సిటీ ఇవ్వాలని, అన్న క్యాంటీన్ పునరుద్దరణ చేయాలని కోరారు.

ప్రజాగళం బహిరంగ సభలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి, జనసేన నియోజకవర్గ నేత వబ్బిన సత్యనారాయణ, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

అక్కివరం ఆదర్శ పాఠశాలలో పది విద్యార్థుల హవా

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని అక్కివరం వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ పది ఫలితాలలో మండలంలో మొదటి స్థానంలో నిలిచాయని పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సంధ్య తెలిపారు సోమవారం ప్రకటించిన ఫలితాల్లో పతివాడ సాయికుమార్ 576 మార్కులు సాధించారని వానపల్లి తనుశ్రీ 567 మార్కులు దాడిశెట్టి శ్యామల 560 మార్కులు మోపాడు మహంతి 561 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు అలాగే పాఠశాలలు మొత్తం 97 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 93 మంది విద్యార్థులు పాసయ్యారని నలుగురు మాత్రమే ఫెయిల్ అయ్యారని వీరిలో 550 మార్కులు సాధించిన వాడు సాధించిన వారు 7 500 మార్కులు సాధించిన 22 మంది విద్యార్థులు ఉన్నారని మిగిలిన వారందరూ మంచి మార్కులతో పాసయ్యారని తెలిపారు. తమ పాఠశాల అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించామని అందుకుగాను పిల్లలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

సాయి ఆసుపత్రిలో ఉచిత సైక్రియాటిస్ట్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఆసుపత్రి ఎం.డి. డాక్టర్ అక్కేన శ్రీరామమూర్తి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలోని సాయి ఆసుపత్రిలో ఉచిత సైక్రియాటిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి ఎం.డి. డాక్టర్ అక్కేన శ్రీరామమూర్తి విజ్ఞప్తిచేశారు. సోమవారం పట్టణంలోని సాయి ఆసుపత్రిలో న్యూరో సైక్రియాటిస్ట్ విభాగాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామమూర్తి మాట్లాడుతూ విశాఖ కు చెందిన ప్రత్యేక సైక్రియాటిస్ట్ వైద్యులు డాక్టర్ నిహాల్ తమ ఆసుపత్రిలో రోగులకు ప్రతి సోమవారం సేవలు అందిస్తారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వివిధ రకాల శస్త్ర చికిత్సలను సైతం తమ ఆసుపత్రిలో సాయి ట్రస్ట్ ద్వారా ఉచితంగా నిర్వహిస్తున్నామని, ఈ వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ నిహాల్ మాట్లాడుతూ వివిధ రకాల మానసిక సమస్యలతో ఆందోళన, ఒత్తిడికి కు గురి అవుతున్నవారు, మాదక ద్రవ్యాలు, మద్యంకు బానిస అయిన వారు సంప్రదించాలని సూచించారు. మద్యం కు బానిసైన వారికి తెలియకుండానే త్రాగుడు మాన్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా న్యూరో సైక్రియాటిస్ట్ డాక్టర్ నిహాల్ ను సత్కరించారు.

15 గడ్డి కుప్పలు అగ్నికి ఆహుతి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఆమిటి గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి 15 గడ్డి కుప్పలు కాళీ బూడిదయ్యాయి. ఆ గ్రామస్తులు అగ్నిమాపు సిబ్బందికి మెసేజ్ ఇచ్చి ఇంకా బయటి ప్రాంతానికి అగ్ని విజ్రంబించకుండా ఆపుతున్నామని గ్రామస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. సంవత్సరమంతా పాడి ఆవులకి దుక్కు దున్నే ఎద్దులకి కోసం ఆహారం కోసం గడ్డి కుప్పలు దాచుకున్న గడ్డి అగ్నికి ఆహుతి అవుతుంటే ఏమి చేయలేని పరిస్థితి అని ప్రజలు విలేకరులతో వాపోతున్నారు.

మహిళా కోలాటం సభ్యులకు రూ.11వేలు విలువగల బ్లూటూత్, స్పీకర్లు వితరణ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన జొన్నపల్లి సత్తిబాబు శ్రీ సిద్ధి వినాయక మహిళా కోలాటం సభ్యులకు రూ.11వేలు విలువ చేసే బ్లూటూత్ అలాగే స్పీకర్లను అందించారు.గ్రామీణ కళలు కుంటుపడుకున్న సమయంలో గ్రామంలోని మహిళలు మహిళలు కోలాటం నృత్యంపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధని చూసి కళాకారులు,కళలపై ఆయనకున్న మక్కువతో కళాకారులను ప్రోత్సహించాలన్న నేపథ్యంతో వారికి ఈ పరికరాలను అందించడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలాటం అన్నది మన ప్రాచీన కాలం నుండి ఉన్న వినోద నాట్యమే కాకుండా చాలా చరిత్ర గలదన్నారు.అలాంటి వినోద క్రీడలు మరలా నేటితరంలో ప్రాచుర్యంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రోత్సా హంకు ఈ బృందానికి ఈ సహకారం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పది లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ ఈశ్వరరావు

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు 10 ఫలితాల్లో మండలానికే ఆదర్శంగా నిలిచారు.పాఠశాలలోని 95 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 95 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు.100 శాతం ఉత్తీర్ణతతో ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ సత్తాచాటి మండలంలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన ముమ్మన యామిని విద్యార్థిని 586 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా, ఉల్లి ఏర్నినాయుడు, 582 మార్కులతో ద్వితీయ శ్రేణిలో నిలవగా. గేదెల మేఘన 581మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే పాఠశాలలో 500 పైబడి మార్కులు సాధించిన వారు 47 మంది విద్యార్థులు ఉండడం పాఠశాల గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రథమ శ్రేణిలో నిలవగా,11 మంది విద్యార్థినిలు ద్వితీయ శ్రేణిలో నిలిచారు. అలాగే ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు సాధించిన ఫలితాల పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వర రావు అభినందనలు తెలియజేస్తూ పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు.

కోర్టులో మంచినీటి కూలింగ్ యంత్రాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి వాణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో కక్షిదారుల సౌకర్యార్థం న్యాయవాది జి.చిట్టిబాబు సంకల్పంతో ఏర్పాటు చేసిన మంచినీటి కూలింగ్ యంత్రాన్ని న్యాయమూర్తి కుమారి సబ్బవరపు వాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ కోర్టుకు హాజరయ్యే కక్షిదారులకు అత్యవసరమైన మంచినీటి సదుపాయం కల్పించేందుకు, అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకుని చల్లని మంచినీరు కోసం ఖరీదైన యంత్రం కొనుగోలు చేసి కోర్టు ప్రాంగణంలో పెట్టించిన న్యాయవాది చిట్టిబాబు, ఆర్థిక సహకారం అందజేసిన పలువురు న్యాయవాదులను అభినందించారు. అనంతరం పలువురు కక్షిదారులకు న్యాయమూర్తి వాణి స్వయంగా మంచినీటిని అందజేశారు. అలాగే చల్లని మంచినీటి యంత్రం ఏర్పాటు చేసిన న్యాయవాదులకు న్యాయమూర్తి వాణి మిఠాయిలు, కక్షిదారులకు బిస్కెట్ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘ కార్యదర్శి బి.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.అప్పారావు, ట్రెజరర్ బి.త్రిమూర్తులు, లైబ్రరీ సెక్రటరీ ఆర్.సత్యనారాయణ, మీడియా సెక్రటరీ డబ్ల్యు.ఎస్. శర్మ, న్యాయవాదులు ఎం.దుర్గాప్రసాద్, వారాది ఈశ్వరరావు, టీవీఆర్ మూర్తి, బీవీఎస్ రామారావు, బడబళ్ల రామకృష్ణ, ముక్కు అనూరాధ, బొడ్డు వెంకటరావు, సంతోష్, పిడిది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు ఖాయం



విశాలాంధ్ర-చీపురుపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానోని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ విజయాన్ని చేజిక్కించుకుంటుందని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. సోమవారం సాయంత్రం చీపురుపల్లి మండలంలో పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కిమిడి కళా వెంకట్రావు తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని. కార్యకర్తల కష్టాన్ని బట్టి పార్టీలో సముచిత న్యాయం కల్పించబడుతుందని కిమిడి కళా వెంకట్రావు. అన్నారు రాక్షస పాలన చరమ గీతం పాడడం జరుగుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు తహతహలాడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె బాబురావు కిమిడి రామ్ మల్లిక నాయుడు, రౌతు కామ నాయుడు, దన్నాన రామచంద్రుడు, రౌతు నారాయణరావు, పైలా త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు.

పదిలో సత్తా చాటిన విద్యార్థులు

మెంటాడలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా

డిప్యూటీ డీఈవో కె మోహన్ రావు, ఎంఈఓ వర్మ అభినందనలు

విశాలాంధ్ర-మెంటాడ: సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను ప్రభుత్వ పాఠశాలలు కైవసం చేసుకున్నాయి మండల కేంద్రమైన మెంటాడ లోని జెడ్.పి హై స్కూల్ పాఠశాలలో 581తోరొంగలిప్రవల్లికాప్రదమ స్థానం సాధించుగా ద్వితీయ స్థానం చల్లపేట హై స్కూల్ కూనిబిల్లి నరేష్ 574 మార్కులు సాధించగా తృతీయ స్థానం మేడపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ఏ నిఖిల 571 మార్కులు సాధించారు. మండల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను ఏకంగా కైవశం చేసుకున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి యు.వి.యస్.పి వర్మ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూటికి 89.42 శాతం ఫలితాలు సాధించాయని.. అదేవిధంగా మండలంలో కస్తూరిబాయి పాఠశాల మరియు మోడల్ స్కూల్ పాఠశాలలు 97శాతం ఫలితం సాధించాయని... బాల బాలికలు 467 మంది పరీక్ష రాయగా 432 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, విశిష్ట కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

శ్రీ చలపతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు



విశాలాంధ్ర- విజయనగరం టౌన్: పది పరీక్షల లో శ్రీ చలపతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల డైరక్టర్లు రాజేష్, లచ్చుపత్తుల కృష్ణమూర్తి, మండల శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాల నుంచి 56 మంది హాజరుకాగా, 50మంది ప్రథమ శ్రేణిలో, 5 మంది ద్వితీయ శ్రేణిలో, ఒకరు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధిం చారని పేర్కొన్నారు. గరిష్టంగా 588మార్కులు సాధించగా, 23 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారని తెలిపారు. స్థాపించిన అనంతకాలంలోనే ఎన్నో ఉన్నత విజయాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా డైరెక్టర్లు తెలిపారు ఇంతటి ఘనవిజయానికి కారణమైన ఉపాధ్యాయులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుతున్నా మన్నారు. అతి తక్కువ ఫీజులతో ఉత్తమ విద్యా బోధన అందించడమే పాఠశాల లక్ష్యం అన్నారు.

పది ఫలితాలలో విద్యార్థి ప్రతిభ

విజయనగరం టౌన్ : నగరంలో కేఎల్ పురంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎస్ ఎస్ సి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాలలో ఎం రూపిత హాల్ టికెట్ నెంబర్ 24021200584. అత్యధికంగా 586/600. మార్కులతో ప్రథమస్థానం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. పద్మజారాజు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

పది ఫలితాల్లో పోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థుల హవా

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఫోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థులు హవా కొనసాగించినట్లు పాఠశాల చైర్మన్ కేవీపీ రాజు(శివ) తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైన 171 మంది విద్యార్థులు కూడా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు వీరిలో 592 మార్కులతో సిరి హర్షిని మొదటి స్థానం కైవసం చేసుకుందని, అలాగే కప్పల జాహ్నవి, తిరుమల రాజు సాయి సహస్ర వర్మ 590 మార్కులతో ద్వితీయ స్థానం పొందారని తెలిపారు వీరితోపాటు 145 మంది విద్యార్థులు 500 కు పైగా సాధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ డాక్టర్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్ , నీలిమ తదితరులు పాల్గొన్నారు.

న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: సోమవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో బాలాజీ నగర్ లో ఉన్న న్యూ సెంట్రల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించినట్లు కరస్పాండెంట్ సిహెచ్ వి ఎం రవితేజ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600 మార్కులకు గాను 586-2, 585-1, 584-1,582-2,581-1, సాధించారని వీరితోపాటు 570 దాటి-17, 550 దాటి-8, 500 దాటి-21, వచ్చాయన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

పదిలో మండల ప్రథమం నారాయణ పాఠశాల విద్యార్థిని షేక్ లాయిబా సుల్తానా

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగవరపు కోటకు చెందిన షేక్ లాయిబా సుల్తానా పదవ తరగతిలో 590 మార్కులతో నారాయణ పాఠశాల విద్యార్థిని ప్రథమ స్థానం సాధించింది. ఈమె తండ్రి ఎం యూ ఎం రహీం షేక్‌లాల్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. తల్లి సూరియా పర్వీన్ గృహిణి. కాగా షేక్ లాయిబా సుల్తానాకు 590 మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, నారాయణ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీగౌరీ విద్యానికేతన్ హైస్కూల్ విజయ పరంపర

విశాలాంధ్ర-శృంగవరపుకోట: గత 16 సంవత్సరాల నుంచి 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుత ఫలితాలతో పాటుగా ఈ విద్యా సంవత్సరం 18 మందికి 18 మంది ఉత్తీర్ణత సాధించడంతో పాటుగా అత్యధికంగా ఎం.ప్రణీత 586, పెంటకోట శ్రావ్య 574, కాండ్రేగుల వాసవి 574, జి హాసిని 566, బి రాకేష్ 555 కే సాయి చరణ్ 554 మరియు 500 దాటి 13 మంది విద్యార్థులు సాధించారు

ధర్మవరం జెడ్పీ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్

జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుల అభినందనలు

ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఆంగ్ల మాధ్యమంలో జామి ప్రేమ్ కుమార్ 581 మార్కులతో ప్రథమ స్థానం, మండ మాధురి 577 మార్కులతో ద్వితీయ స్థానం, వెదురుపర్తి వరప్రసాద్ 565 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు హెచ్ఎం బి ఉమామహేశ్వరరావు సోమవారం తెలిపారు. అలాగే తెలుగు మీడియంలో మీసాల గోపిక 549 మార్కులతో ప్రథమ స్థానం, లోచర్ల గోవర్ధన్ 510 మార్కుల తో ద్వితీయ స్థానం, అంజూరి మల్లిశ్వరి 498 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు హెచ్ ఎం తెలిపారు. ధర్మవరం హైస్కూల్ లో 14 మంది 500 మార్కులు దాటిన విద్యా ర్థులు ఉన్నట్లు తెలిపారు. ధర్మవరం జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో 102 మంది విద్యార్థులకు గాను 91 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు హెచ్ ఎం బి ఉమా మహేశ్వరరావు, హైస్కూల్ ప్లస్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

పదిలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సోమవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య కామాక్షి నగర్ బ్రాంచ్ 596 మార్కులతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. 596 మార్కులు సాధించిన టి .శైలేష్ కు వైజాగ్ ఎడ్యుకేట్ ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఎం. వి సురేష్ , పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస రావు, కోఆర్డినేటర్ బాలరాజు, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఎం జ్యోతి, డీన్ జామి చిన్న, త్రినాధ నాయుడు, ఏవో లక్ష్మణ్ అభినందించారు. అంతేకాకుండా 592 మార్కులతో శివసాయి ప్రణతి విజయం సాధించింది. 590 దాటి ఇద్దరు, 580 దాటి ఆరుగురు, 575 పైగా 10, 560 పైగా14 ,500 పైగా 67 మంది, విద్యార్థులు విజయం సాధించారు ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతున్నామని పాఠశాల ఏజీఎం ఎం.వి సురేష్ పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాసరావు శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నిరంతరం ఉన్నత విజయాలను సాధించడం జరుగుతుందని తెలియజేశారు.

పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం చర్చి జంక్షన్ వద్ద శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిప కనబరిచారు. 600 మార్కులకు గాను 592 మార్కులు పడాల పూర్ణిమ, మరో విద్యార్థిని తమ్మి రెడ్డి సురితారత్న, కొల్లు రేష్మ లు 600 మార్పులకు గాను 590 మార్కులు సాధించారు. ఉత్తం ఫలితాలు సాధించిన విద్యార్థులను చైతన్య విద్యా సంస్థల ప్రిన్సిపాల్ కోట మురళీధర్, వైస్ ప్రిన్సిపల్ గోనా చంద్రశేఖర్, డీన్ ఎస్. దుర్గాప్రసాద్, సి ఇంచార్జ్ ప్రసాద్, అసిస్టెంట్ డీన్ పాదాలు నాయుడు, పదవ తరగతి విద్యార్థుల ఇంచార్జ్ రాంబాబు లు ఉత్తం ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

సమస్త జీవకోటి భారాన్ని మోసేది పుడమి తల్లి

ధరిత్రి ని కాపాడుకోవాలి : ఆశయ సంస్థ

విశాలాంధ్ర-చీపురుపల్లి:సోమవారం చీపురుపల్లి ఆశయ.యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో రిక్షా కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ప్రజలకు ధరిత్ర దినోత్సవం పై అవగాహన సదస్సు చేపట్టారు. ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఏప్రిల్ 22న ప్రపంచవ్యాప్తంగా 'ధరిత్రి దినోత్సవం'(ఎర్త్‌డే) నిర్వహిస్తున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ప్రకృతిపరంగా సహజమైన ప్రక్రియలు, హరిత సాంకేతికతల ఆవిష్కరణలు, ప్రపంచ పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణ, పునఃప్రతిష్టకు వినూత్న ఆలోచనలు చేపట్టే దిశగా ఈ సంవత్సరం ' ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్స్' (థీమ్‌గా) ఐరాస నిర్ణయించింది. 1970 ఏప్రిల్ 22న అమెరికన్ సెనేటర్ గేలార్డ్ నెల్సన్ దీనిని ప్రారంభించారు. నాశనం. అవుతున్న కాలుష్యం కోసం ప్రజలకు అవగాహన కోసం ఈరోజు. ను ఏర్పాటు చేసారు ప్రతి ఒకరు కాలుష్యాన్ని నివారిం చడానికి వారంలో ఒకరోజు వాహనాలు వాడకుండా సైకిల్ తొక్కడం చేయాలని ప్రతి రోజు పర్యవరణం కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం ముంజేటి మల్లేశ్వరరావు మాట్లాడుతూ పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కనీసం హాని కలిగించ కుండా ఉంటే చాలు. ఇందుకోసం ప్రతి ఒకరికి అవగాహన అవసరం అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేసారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్ఉపాధ్యాయురాలు,భారతి విద్యార్థులు. పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అవసరం

విశాలాంధ్ర-మెంటాడ: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజలకు గొప్ప అవసరం అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు అన్నారు. సోమవారం మండలంలో ని జి.టి.పేట పంచాయతీ చెందిన మదుర గ్రామలలో మాజీ సర్పంచ్ ఈదుబిల్లి సన్యాసమ్మ ఆధ్వర్యంలోమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గొర్లె ముసలి నాయుడు రెడ్డి ఆదినారాయణ మేడపల్లి ఎంపిటిసి రెడ్డి ఎర్రి నాయుడు చొక్కాకు సన్యాసినాయుడు తాడ్డి తిరుపతి యాసరపు రాము నాయుడు అప్పారావు కొరిపిల్లి అప్పలరాజు జనసేన నాయకులు బిజెపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి ఒకరు, స్వతంత్ర అభ్యర్థులు నలుగురు నామినేషన్లు దాఖలు

నామినేషన్ దాఖలు చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి వారాది చిరంజీవి

వైసీపీ నుండి నామినేషన్ దాఖలు చేస్తున్న బోదల అప్పలనాయుడు

నామినేషన్ దాఖలు చేస్తున్న కొట్యాడ రమాదేవి

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న రామకోటి

నామినేషన్ దాఖలు చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి పుష్పలత

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వైఎస్సార్సీపీ నుండి బోదల అప్పలనాయుడు, స్వతంత్ర అభ్యర్థులుగా వారాది చిరంజీవి, లోకాభి రామకోటి కొట్యాడ, రమాదేవి కొట్యాడ, భాస్కరభట్ల పుష్పలత ఈ నలుగురు తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు శృంగవరపుకోట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ సోమవారం తెలిపారు. కాగా ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు వేసేందుకు గడువు ఉందని రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ వెల్లడించారు.

టెన్త్‌లో టాపర్ వంగర హై స్కూల్ విద్యార్థిని యామిని

విశాలాంధ్ర-వంగర : టెన్త్ క్లాస్ పరీక్షా ఫలితాల్లో వంగర హై స్కూల్ విద్యార్థిని పాలవలస యామిని కి 585 మార్కులు సాధించింది. మండలకేంద్రంలో గల ఈ హైస్కూల్ విద్యార్థి పాలవలస యామిని మండలంలో గల ఏడు హై స్కూలు విద్యార్థులు కంటే అధిక మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచి చింది.ఈ వంగర జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి మొత్తం 81 మంది విద్యార్థులు 10 వతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాగా 78 మంది ఉత్తీర్ణులయ్యారు. కేవలం ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఫెయిలయ్యారు. ఈ హైస్కూల్ నుంచి పరీక్షలకు హాజరైన విద్యార్థులలో పాలవలస యామిని కి 600 కి గాను 585 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా,రాగోలు శివ కు 576 మార్కులు, నతిపిడకల మౌనికకి 570,నీలబోను ఈశ్వర రావుకు 566, కొత్తపల్లి సాయికుమార్ కు 564 మార్కులు సాధించారు.ఈ హై స్కూల్లో ఏడుగురు విద్యార్థులకు 550 మార్కులు వంతున సాధించగా,26 మంది విద్యార్థులకు 500 మార్కులు వంతున వచ్చాయి.

డీఈఓ కు ఎస్‌టియు అభినందన

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్: సోమవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలను జిల్లాకు 5వ స్థానం వచ్చినందుకు ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జోగారావు చిప్పాడ సూరిబాబు ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రేమ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నిరంతరం విద్యార్థుల ఉత్తమ ఫలితాలపై దృష్టిపెట్టి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చా రన్నారు. రానున్న కాలంలో మరెన్నో ఉత్తమ ఫలితాలు విద్యార్థులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వి గోవిందరావు, జిల్లా కార్యవర్గం ఎం ఏ స్వామి, రామకృష్ణ , జీ రవి, పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పదిలో సత్తా చాటుకున్న కుమరాం హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-జామి: పదోతరగతి ఫలితాల లో ఈఏడాది మండ లంలో 96.17 ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇవో జె. జయశ్రీ తెలిపారు. మొత్తం ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలు కలిపి 601 మంది విద్యార్థులు పరీక్ష రాయగా వారిలో 578మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

విజ్జపు యశ్విత అబ్దుల్ వాజిద్ పల్లి జాహ్నవి

ప్రవేటు పాఠశాలలు మాత్రం శత శాతం ఉత్తీర్ణత సాదించాయి. ఈఏడాది ఫలితాలలో మండలంలోని కుమరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయ కేతనం ఎగురవేసారు. మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలను ఈపాఠశాలకు చెందిన విద్యార్థులే కైవసం చేసుకోవడం విశేషం. పాఠశాలకు చెందిన విజ్జపు యశ్విత 589/600మార్కులు సాదించి మండలంలో ప్రథమ స్థాయిలో నిలిచింది. అలాగే అబ్దుల్ వాజిద్ 587/600తో ద్వితీయ స్థానాన్ని, 584/600 మార్కులతో పల్లి జాహ్నవి తృతీయ స్థానాన్ని సాదించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిడివో వి. తిరుమలరావు, ఎంఇవో-1 జె.జయశ్రీ, ఎంఇవో-2 కె. గంగరాజులు అభినందించారు.

శతశాతం ఉత్తీర్ణతతో కెజిబివి..

మండలంలోని కుమరాంలో ఉన్న కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయం విద్యార్థులు ఈఏడాది శత శాతం ఉత్తీర్ణత సాదించారు. పాఠశాల నుంచి మొత్తం 45మంది విద్యార్థినిలు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. అలాగే పాఠశాల విద్యార్థిని హారిక 482/600 మార్కులతో మండలంలో నాల్గవ స్థానాన్ని సాదించింది. ఇంతటి విజయాన్ని సాదించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ జ్యోతి స్వీట్లు తినిపించి అభినందించారు.

ఎస్ఎస్‌సి ఫలితాలలో విద్యార్థి ప్రతిభ

విజయనగరం టౌన్ : నగరంలోని కేఎల్ పురంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరం ఎస్ ఎస్ సి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాలలో ఎం రూపిత హాల్ టికెట్ నెంబర్ 24021200584. అత్యధికంగా 586/600. మార్కులతో ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. పద్మజారాజు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

పది ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రింగురోడ్డులో ఉన్న పైడితల్లి భవన్లో 594 మార్కులతో మర్రాపు చిందు పావని, 592 మార్కులతో పలివాడ.సత్య, వెంకట శివ జోషిత్, 590 మార్కులతో బి. ఖంగన శ్రీ సమన్విత మొదటి మూడు స్థానాల్లో కైవసం చేసుకోగా, 87 మంది పరీక్ష వ్రాయగా 84 మంది ప్రథమ శ్రేణిలో, ముగ్గురు ద్వితీయ శ్రేణిలో, 66 మంది 500లకు పైగా మార్కులు, శతశాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థినీ, విద్యార్థులను మరియు తల్లిదండ్రులను పాఠశాల అధ్యాపక మరియు అభినందనలు తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించి నందుకు గ రీజనల్ ఇన్ చార్జి రాజేష్ గ, జోనల్ కో ఆర్డినేటర్ జయ వెంకట్ , ప్రిన్సిపాల్ ప్రభావతి దేవి ఆనందం వ్యక్తం చేశారు నిరంతరం నారాయణ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ విజయాలను సాధించడం జరుగుతుందన్నారు.

చిల్డ్రన్ పార్క్ మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి : కమిషనర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని చిల్డ్రన్ పార్క్ లో నెలకొన్న మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు ఇంజనీరింగ్ అధికారులకు సిబ్బందికి ఆదేశించారు. సోమవారం చిల్డ్రన్ పార్క్ ను ఆయన సందర్శించారు. ఆ సమ యంలో చిల్డ్రన్ పార్కులో ఏర్పడ్డ మరమ్మత్తులను గమనించారు. అందుకు గల కారణాలను సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే మరమ్మత్తులను చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. నగరానికి తలమానికంగా మహిళా పార్కు, చిల్డ్రన్ పార్కు అలరారుతున్నాయని అన్నారు. చిల్డ్రన్ పార్క్ లో ఈమధ్య పిల్లల రాక అధిక అవ్వడంతో కొన్ని పరికరాలు మరమ్మత్తులకు గురయ్యాయని వాటిని వెంటనే సరిచేసి